క్లుప్తంగా

పొగాకు గరిష్ట ధర 231 రూపాయలు



కొండపి- పొగాకు వేలంలో పాల్గొన్న పలు కంపెనీల ప్రతినిధులు

కొండపి (మర్రిపూడి): కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో ఒక కేజీ 231 రూపాయలు అత్యధిక ధర పలికినట్లు కొండపి వేలం నిర్వహణాధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. ఈ వేలంలో అత్యల్ప ధర 220 రూపాయలు ఉండగా యావరేజ్ కేజీ ధర 229 రూపాయలు ఉందన్నారు. ఈ వేలానికి 813 బేళ్లు రాగా అందులో 127 బేళ్లను తిరస్కరించామని 686 బేళ్లు అమ్మకం జరిగినట్లు ఆయన వివరించారు. ఈ వేలంలో మొత్తం 22 కంపెనీలు పాల్గొనగా 86,299 కేజీల పొగాకు అమ్మకం జరగగా 1.97 కోట్ల రూపాయల వ్యాపారం జరిగినట్లు ఆయన వివరించారు.

అనుమతులు తప్పనిసరి



మద్యం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

కందుకూరు: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నియోజకవర్గంలో కళ్యాణ మండలాలను ఆర్‌ఓ అనుమతి ఉత్తర్వులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మండపాల యాజమాన్యాలకు సబ్ కలెక్టర్ విద్యాధరి సూచించారు. అదే విధంగా కందుకూరు పట్టణంలోని పలు మద్యం దుకాణాల్లో ఆమె తనిఖీ చేశారు. ఎవరికి కూడా బల్క్ ఆర్డర్‌లో మద్యం సరఫరా చేయరాదని సదరు మద్యం దుకాణాల యాజమాన్యాలను ఆదేశించారు. పట్టణంలోని పాన్ బ్రోకర్ దుకాణాలలో పెద్ద మొత్తంలో బంగారం కుదవ పెట్టుకొని నగదు ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఆమె వెంట రెవెన్యూ అధికారులు ఉన్నారు.

మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే డీబార్

పీసీపల్లి: పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్లయింగ్ స్క్వాడ్, మద్దిపాడు ఎంఈఓ మెడబలమి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని 3 కేంద్రాల్లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు

కందుకూరు రూరల్: పట్టణంలోని 29వ వార్డు దూబగుంట-1 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ షర్మిష్ట ప్రకాశం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్య గురించి తెలియజేశారు. సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు నల్లపు మాధవి, ఎస్‌కే.రహంతున్నీసా, ఎస్. సుభాషిణి, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, కె.అరుణ, ఎం.అంజలి, ఎం.అరుణ, సీహెచ్ ఉషారాణి, జి.చెంచురత్నం, పి.పద్మ, వై.రాజేశ్వరి, పి.ఝాన్సీ రాణి, ఎం.బేబి ఝాన్సీ, మహిళలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కనిగిరి రూరల్: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పౌష్టికాహారం తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కావాలని సీడీపీఓ ఎస్ సరోజిని అన్నారు. మండలంలోని మాచవరం సెక్టార్‌లోని చాకిరాల అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ కేంద్రంలోని బాలింతలు, గర్భవతులు చిరు ధాన్యాలు తినడం వలన కలిగే ప్రయోజనాలను గూర్చి వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని కంచర్లవారిపల్లి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి పోషకాహార విలువల గురించి వివరించారు.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ అధికారులు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన



పామూరులో ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణ, ఇతర నేతలు



మోరవారిపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి

● వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ

పామూరు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పామూరు తూర్పువీధి, కాపువీధిలో శనివారం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, పేదలకు అందజేసిన లబ్ధి గురించి ఓటర్లకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా దద్దాల మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ, కులం, మతాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ క్రమం తప్పకుండా వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు ఘనంగా స్వాగతం పలికి పలువురు నాయకులు ఆయన్ను సన్మానించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, యాటా రాఘవేంద్ర, ఇర్రి కృష్ణారెడ్డి, షేక్.గయాజ్, ఓగూరి ఏడుకొండలు, చల్లా సుబ్బారావు, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, తుపాకుల ఆంజనేయులు, ఇర్రి వినోద్, పుట్లూరి యోగీశ్వరరెడ్డి, పుట్లూరి శివ, మంచికంటి మధు, కొత్తూరి రవి, చెనికల శ్రీనివాసులు, పోలేపల్లి బాలసిద్ధయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని పాపిరెడ్డిపల్లి, మోరవారిపల్లి, నందనవనం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా దద్దాల నారాయణను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి చేసిందన్నారు. యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఎస్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి, గృహసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైఎస్ ఎంపీపీ బెంజి, ఆర్యవైశ్య నాయకులు చెక్కా రాము, గుంటక రమణారెడ్డి,జయరామిరెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధి చేకూరిందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ షఫీ జాస్మిన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేసినట్లు చెప్పారు. ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేసినట్లు చెప్పారు. వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే ఖాజా, కౌన్సిలర్లు షఫీ ఆజాద్, పసుపులేటి దీప, దాసరి మురళీ, సయ్యద్ రిజ్వాన ఖాలక్, శ్రీరాం సతీష్, చింతం శ్రీను, పెన్నా ఏడుకొండలు, జి.అబ్రహం లింకన్, మీరావలి, దేవరాజ్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శిగా కృష్ణారావు, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కరీమ్, షరీఫుద్దీన్, ఎస్‌కే న్యామతుల్లా, పండ్ల ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యలూరివారిపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల, నాయకులు



ఇంటింటి ప్రచారంలో చైర్మన్ గఫార్, కౌన్సిలర్ జాస్మిన్, పార్టీ నేతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని రేగులచలక, గణేషునిపల్లి, అయ్యలూరివారిపల్లి, జినుగువారిపల్లి, ఎ.కొత్తపల్లి, కిష్టంనాయునిపల్లి, డి.జి.పేట గ్రామాల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సున్నావడ్డీకే రుణాలు కావాలన్నా, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, ఈబీసీనేస్తం మొదలైన పథకాలు పేదలకు అందాలంటే ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి మరోమారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుని పథకాలు పొందాలన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రారాజు రమణయ్య, కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబు, బసివి చంద్రశేఖర్, పులి రామచంద్రారెడ్డి, ఏఎంసీ కత్తులపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 42 కుటుంబాలు చేరిక



బొమ్మనబోయినపల్లెలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నేతలు

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ పేదల పక్షపాతి అని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని విజయపథంలో నడిపిద్దామని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. సీఎస్‌పురం జనసేనకు చెందిన సంగిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు మరికొన్ని కుటుంబాల వారు జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరగా వారికి దద్దాల నారాయణ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప్పలపాడు పంచాయతీ బొమ్మనబోయినపల్లి కాలనీకి చెందిన 32 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరగా వారిని కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కామన బోయిన నారాయణ, ఇండ్లా వెంకట్రావు, మోహన్ రావు, బండారు రామయ్య, కే.నారాయణ పలువురు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ప్రవీణ్, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రారాజు రమణయ్య, కటికాల వెంకటరత్నం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓడిపోయే ముందు ప్రేలాపనలా స్వామీ!

జరుగుమల్లి: ఎస్సీ, ఎస్టీలు, బీసీలను ఆదరించిన జగనన్న, వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గురించి ప్రేలాపనలు మాట్లాడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ సీపీ స్టేట్ సేవాదల్ జాయింట్ సెక్రటరీ కనపర్తి శేషారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో జరుగుమల్లి మండలం పాలేటిపాడు గ్రామంలో మీ పార్టీ వారినే మీరు కండువాలు కప్పి ప్రజలతో పార్టీలో చేరినట్లు పచ్చ పత్రికలో రాయించుకోవడం నీకే చెల్లిందన్నారు. వారి పుట్టుకే టీడీపీ మరలా వారిని టీడీపీలో చేర్చుకేవడం నీకే చెల్లిందన్నారు. పథకాల పట్ల ఆకర్షితులయితే మంచిదే, మీ పార్టీ వారినే చేర్చుకొని, ఇలా మాట్లాడటమే హాస్యాస్పదం అని కనపర్తి శేషారెడ్డి ఎద్దేవా చేశారు. పథకాలు ప్రజలకు అందకుండా చేసి ప్రజలను ముంచిన చంద్రబాబు గురించి మాట్లాడటం నీకే చెల్లిందని శేషారెడ్డి వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు బనాయించింది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, నీ దౌర్జన్యాలు, మీ దాడులు ప్రజలు బాగా గుర్తెరగరని శేషారెడ్డి వ్యాఖ్యానించారు.

భగత్‌సింగ్ యువతకు ఆదర్శం



కందుకూరులో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులు

పామూరు: సమాజంలో మార్పుకోసం నేటి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక కందుకూరు రోడ్డులో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అవినీతికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ కనిగిరి నియోజకవర్గ సహాయకార్యదర్శి వజ్రాల సుబ్బారావు, పేరం రఘునాథరెడ్డి, రాగిపాటి సూరిబాబు, ఆకుల మోహన్‌రావు, రఫి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, పలువురు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సీఎస్‌పురం(పామూరు): యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు పోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్‌లో శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు.

కందుకూరు రూరల్: స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు ఎస్‌కే.హుస్సేన్, వై.ఆనందమోహన్, నాయకులు బాలబ్రహ్మచారి, కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాము, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి



వేములపాడులో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వరరావు

హనుమంతునిపాడు: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కనిగిరి సీఐ దాసరి వెంకటేశ్వరావు అన్నారు. మండలంలోని వేములపాడు బస్టాండ్ సెంటర్‌లో వేములపాడు, లింగంగుంట్ల, మహమ్మందాపురం గ్రామస్తులకు ఎన్నికల నియమావళి, కోడ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ముందుగా పోలీస్ సిబ్బందితో వీధుల్లో కవాతు నిర్వహిచారు. ఎస్సై కె.శివనాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ



హాల్ టికెట్‌లను పరిశీలిస్తున్న పరిశీలకుడు

కనిగిరి రూరల్: పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను శనివారం జిల్లా పరిశీలకుడు డాక్టర్ ఎంఆర్ ప్రసన్న కుమార్ పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలోని కేంద్రాలను, మోడల్ స్కూల్ కేంద్రంలో జరుగుతున్న ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించి సూచనలు చేశారు. ఎంఈఓలు దేవిరెడ్డి రామిరెడ్డి, యు నారాయణరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో కేంద్ర బలగాల కవాతు



పొందూరులో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

టంగుటూరు: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టంగుటూరు మండలంలోని కందులూరు, మర్లపాడు, ఎం. నిడమానూరు, పొందూరు, కొణిజేడు, యరజర్ల, వల్లూరు, సూరారెడ్డిపాలెం, మల్లవరప్పాడు, కారుమంచి, తూర్పునాయుడుపాలెం గ్రామాల్లో శనివారం కేంద్ర బలగాల కవాతు నిర్వహించారు. సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్సై నాగేశ్వరరావు బలగాలతో పాటు కవాతులో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అంతా సహకరించాలని పోలీసులు కోరారు. ఓటు హక్కును ఉపయోగించుకోవడానికి పోలీసు శాఖ ప్రశాంత వాతావరణం కల్పిస్తుందన్నారు. అనంతరం సమస్యాత్మక గ్రామాలను గుర్తించారు.

సీఆర్‌పీఎఫ్, పోలీస్ బలగాల కవాతు

సీఎస్‌పురం(పామూరు): సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని సీఐ ఎం రామానాయక్ అన్నారు. సీఎస్‌పురంలో శనివారం ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమానాయక్ మాట్లాడుతూ ఎన్నికల వేళ ఎక్కడైనా అలజడులు సృష్టించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎస్సై బి.ప్రేమ్‌కుమార్, వెలిగండ్ల మణిపాటి శివ, సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పచెరువు ప్రాంతంలో ఎన్నిక ప్రచారంలో బుర్రా

పేదల పక్షపాతి జగనన్న

కందుకూరు: పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ అన్నారు. కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరవు ప్రాంతంలో శనివారం బుర్రా మధుసూధన్ యాదవ్, ఆయన సతీమణి లక్ష్మిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ పరామర్శిస్తూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, ఎంపీ అభ్యర్థిగా విజయ సాయి రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి వస్తేనే తిరిగి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సంక్షేమ పథకాల్లో ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఖాతాదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన చేస్తున్న అనేక కార్యక్రమాల్లో దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకునేందుకు కొన్ని రాష్ట్రంలో సర్వేలు చేస్తున్నాయని చెప్పారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ, జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, జిల్లా నాయకులు డీసీహెచ్.మాలకొండయ్య, రేణమాల అయ్యన్న, యరమాల నాగభూషణం, సచివాలయ కన్వీనర్లు పెయ్యల వెంకట రమణయ్య, పి.పరివృద్ధరావు, తలారి ప్రసన్నకుమారి, చీమకుర్తి కృష్ణారెడ్డి, రావి నూతల రాజు, నగళ్ల నారయ్య, షేక్ మస్తాన్‌వలి, డబ్బుకొట్టు మల్లికార్జున, షేక్ బికారి, ఎండ్ల మాధవరెడ్డి, శ్రీరామ కుమారస్వామి, సంగా నరసింహం, జి.మధవరెడ్డి, కామాక్షినాయుడు, సంధ్యారాణి, ఈశ్వరమ్మ, నాగూర్, శివకృష్ణ, రేఖ, లక్ష్మీకాంతం, సరళ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో బీసీలకు పెద్ద పీట



బుర్రా మధుసూదన్ యాదవల్‌తో విశ్వబ్రహ్మణ నాయకులు



బుర్రాతో మాట్లాడుతున్న లింగసముద్రం కాపు నాయకులు



బుర్రాతో గుడ్లూరు వైఎస్సార్ సీపీ నాయకులు

కందుకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. 26వ వార్డు విశ్వబ్రహ్మణ సోదరులు, కార్పెంటర్స్ నాయకులు శనివారం బుర్రా నివాసంలో కలిసి తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ సుమారు 40 నుంచి 50 సంవత్సరాలలో కందుకూరుకి బీసీ ఎమ్మెల్యేగా సీట్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. మన నెల్లూరు జిల్లా ఎంపీగా పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డి నెల్లూరులో జరిగిన స్వర్ణకార సమావేశంలో స్వర్ణకారులకు 500 రూమ్‌లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. నెల్లూరు విశ్వ బ్రాహ్మణులకు నెల్లూరు సిటీలో ఇటీవల కమ్యూనిటీ హాలు నిర్మించుకునేందుకు 25 సెంట్ల స్థలాన్ని కేటాయించారన్నారు. కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీలకు కేటాయించడం మాకు ఒక వరం లాంటిదన్నారు. విశ్వబ్రహ్మణ నాయకులు పడకండ్ల ప్రసాద్, కొమ్మే రవి, ఇంకొల్లు శివ, సర్వేపల్లి మహేష్‌చారి, విప్పగుంట నర్నెమ్మచారి, దొడ్డేజి కిస్టయాచారి, వల్లమాని బ్రహ్మచారి, సోడామని, కందుకూరు నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా లింగసముద్రం మండలం బలిజపాలెం కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులతో కలిసి బుర్రా మాట్లాడారు. బట్టరశెట్టి రాఘవ నాయుడు, ఎం.సురేష్, కె.మధు, బి.ప్రసాద్, బి.చంద్రం, బి.శ్రీను, ఏ.రమణయ్య, బి.నారాయణ, ఎం.మధు తదితరులు ఉన్నారు. అదే విధంగా గుడ్లూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల్లా ముందు సాగాలని బుర్రా సూచించారు. గుడ్లూరు మండలంలో అత్యధిక మెజార్టీ వైఎస్సార్ సీపీకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ప్రతి గ్రామంలో మెజార్టీ రావాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పక్కన ఎంపీపీ

కనిగిరి రూరల్: మండలంలోని ప్రతి గ్రామంలో మెజార్టీ వచ్చేలా పార్టీ శ్రేణులు సమష్టి కృషి చేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని యడవల్లి పంచాయతీలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు పక్కా ప్రణాళికతో పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంట్లో వివరించి ఓటర్లను చైతన్యవంతం చేసి ఫ్యాను గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య, ఎంపీటీసీ వట్టివేళ్ల అంకమ్మ, అల్లాటి పల్లి ప్రసాద్ రెడ్డి, అల్లాటిపల్లి సిరారెడ్డి, మాజీ ఎంపీటీసీ జీవరత్నం, నాయకులు మాలకొండారెడ్డి సిద్ధారెడ్డి, మాల్యాద్రి, సంగలి మహేంద్రారెడ్డి, అట్లా గురవారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అన్నం నర్సింహులు, కాసుల బాలయ్య, వంకం యోగయ్య, అంబటి మోషే, అట్లా గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.